ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
**పాత్రికేయులు కావలెను.**

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -91 పేజీలు - 08 వెల - 06/- శనివారం 12 జులై 2025

# ఆర్థిక వనరు జనాభానే

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అమరావతిలో సమ్మిట్



- హాజరైన సీఎం చంద్రబాబు
- -జనాభా పెరగాలని పిలుపు
- రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై ఫోకస్ పెట్టాం: చంద్రబాబు
- మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు
- అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం
- జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య



అమరావతి, , **జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**

జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు మిగతా2లో...



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

హైదరాబాద్,, **జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**

విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందనిమిగతాది 2లో...

## ఏపీ మద్యం కుంభకోణం కేసులో
# నిందితుల ఆస్తుల జప్తు

### విజయవాడ కోర్టు అనుమతి

రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు

ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు






# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

2లో

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

అధికారులకు సిఎం చంద్రబాబు సూచన




## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య




# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హెూటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్, **జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**

హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హెూటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా



మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును

పెంచిన ట్రంప్ ప్రభుత్వం

రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు

యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు



# ఆర్థిక వనరు జనాభానే

(మొదటి పేజి తరువాయి)

మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ-చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు-2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజి తరువాయి) ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష..







రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**దయనీయంగా ఉన్నా అండగా నిలవని కూటమి - పెరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహారం**

**జగన్పరామర్శలకు వెళితే తట్టుకోలేని పెద్దలు -మాజీమంత్రి, వైకాపానేత పేర్నినాని విమర్శలు**

అమరావతి,**జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్రంలో రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిట్టుబాటు ఇవ్వడం లేదని వైసీపీనేత మాజీమంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అన్నారు. రైతుల వద్దకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వెళ్తే ఏడుస్తారు అని కూటమి ప్రభుత్వంను విమర్శించారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అని పేర్కొన్నారు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్ గారిని తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. శుక్రవారం అమరావతిలో మాజీమంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, కోకో.. తాజాగా మామిడి పంటలు పండుతున్న రైతుల కడగండ్లు ప్రభుత్వానికి కనిపించటం లేదు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అర్థం ఏంటి?. ముందు నుంచి ఒకరు.. వెనుక నుంచి మరొకరు కోస్తారని అర్థమా?. రైతుల గోడు పట్టించుకునే నాధుడు లేడు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్‌ను తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా?. హామీలు ఇచ్చిన మూడు పార్టీల్లో ఇద్దరు అవునంటారు.. మరొకరు తెలియదు అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల బాధలు పట్టించుకుంటు-న్నారా?. మిర్చి, పొగాకు రైతుల బాధలు చూడటానికి వెళ్తే సినిమా సెట్టింగుల యాత్రలు అంటారు. జగన్ వెళ్తుంటే విమర్శిస్తారు.. మీరు వెళ్ళి చూస్తుంటారు. మిర్చి యార్డు ఉన్న కేంద్ర మంత్రి రైతుల కోసం వెళ్లారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల కోసం వెళ్లారా?. మీరు పట్టించుకోరు, రైతులకు గిట్టు-బాటు-ఇవ్వరు.. జగన్ వెళ్తే ఏడుస్తారు' అని పేర్ని నాని మండిపడ్డారు. పొగాకు రైతుల కోసం జగన్ వెళ్తే ఒక 20 మంది పచ్చ మూకలను పంపిస్తారు. వాళ్లకు డబ్బులు ఇచ్చి పంపిస్తారు. మీ టీ-వీ డిబేట్లలో డబ్బులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారు. జగన్‌ను తిట్టకుండా ఒక్క డిబేట్ ఉంటు-ందా?. మీరు వచ్చినప్పటి నుంచి చేసిందేమీ లేదు కాబట్టి.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టు-కున్నారు. ఉదయం, సాయంత్రం మీ వ్యాపారం మొత్తం జగన్ మీదే కదా. ఇవాళ మామిడి రైతుల గురించి ఇష్టం వచ్చినట్లు-మాట్లాడుతున్నారు. జగన్ పర్యటనకు హెలెక్రాప్టర్కు పర్మిషన్ ఇవ్వరు. తప్పుడు మాటలు.. విష ప్రచారం.. అసత్యాలు మాట్లాడుతున్నారు. జగన్ బంగారుపాళ్యం వెళ్తున్నారని కేబినెట్లో తీర్మానం చేస్తారు. వీళ్లకు అబద్దాల ప్రచారం తప్ప మరొకటి లేదు. 9వ తేదీ జగన్ వెళ్ళగానే 260 కోట్లు-విడుదల చేశామన్నారు.. జీవో వచ్చిందా. ఎవరి-కై-నా సమాచారం ఉందా?. ఒక్క మామిడి రైతుకన్నా న్యాయం చేశారా. రైతు కష్టం గురించి తెలియని వాళ్ళు.. విచిత్రమైన వ్యవసాయ శాఖ మంత్రి 80 శాతం కొనేసాము అంటారు. మరో మంత్రి 90 శాతం కొన్నారని అంటారు.. ఎవరిది నిజం' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు. జగన్ వెళ్తున్నారని.. వాడు, వీడు అంటున్నాడు. మిమ్మల్ని వాడు, వీడు అనలేమా. జగన్ ఎప్పుడు కూడా వాడు, వీడు అని శత్రువుల గురించి కూడా మాట్లాడరు. అమ్మఒడి అందరికీ వేశామని చెప్పారు.. లక్ష మందికి అయినా 13 వేలు పడ్డాయా. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం దగ్గరి నుంచి ఎలా వంచించాలో నేర్చుకోవాలి. 6.50 లక్షల టన్నుల పంట పండింది. 80 శాతం కొన్నామని వ్యవసాయ శాఖ మంత్రి.. 90 శాతం కొన్నామని సివిల్ స్లపై మంత్రి చెబుతారు. కలెక్టర్ మాత్రం 67 శాతం అని చెప్పారు. ఒక్క రైతు దగ్గరకు వెళ్లని వ్యవసాయ మంత్రి 80 శాతం కొనేసామని చెప్పారు.. సివిల్ స్లపై మంత్రి 90 శాతం అంటారు. మీ అబద్ధాలకు పోయే కాలం రాదా. ఫైనాన్స్ కాన్కరెన్స్ లేకుండా జీవో ఫైల్ జెనరేట్ చేశారు. ఏమీ చేయకుండా మమ అనేశారు' అని పేర్ని నాని విమర్శించారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్-ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది. అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.

# పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

**పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి**

**అధికారులకు సిఎం చద్రబాబు సూచన**

అమరావతి,**జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

# ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల ఆస్తుల జప్తు

**విజయవాడ కోర్టు అనుమతి**

**రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు**

**ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు**

అమరావతి,**జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.

ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

**మోహన్ భగవత్ వ్యాఖ్యలు**

**మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు**

**భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్**



న్యూఢిల్లీ, **జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

# కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుంది..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్







**కర్నూలు ప్రతినిధి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
రానున్న రోజుల్లో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన మై సిటీ- మై రోల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటుచేస్తుందన్నారు. కర్నూలు విద్యార్థులు అనంతపురంలో ఏర్పాటుచేసే ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికనోడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు వచ్చి రానున్న రోజుల్లో కర్నూలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. పార్కింగ్, ఆక్రమణల విషయంలో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల ఎప్పుడు

## ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి....





**కర్నూలు ప్రతినిధి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
విద్య వ్యవస్థలో పలు మార్పులు చేసి విద్యార్థులకు అనుకూలంగా పరిపాలన ఉంటుందని ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధన్ నాసిర్ జి అన్నారు. కర్నూలు పట్టణం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధన్ నాసిర్జి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూతబడిన 4000 పాఠశాలలను వెంటనే తెరిపించాలని రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని, తల్లికి వందనం పథకం పేరుతో కొంతమంది విద్యార్థులకు మోసం జరిగిందని తెలిపారు. ఎన్నికల ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు ప్రతి నియోజకవర్గంలో విద్యార్థులకు విద్యావ్యవస్థలో విప్లవ మార్పులు తీసుకువచ్చి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి కృషి చేస్తామని చెప్పిన విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలను ఎలా మరిచారని అన్నారు. పీజీ విద్యార్థులకు గుదిబండ గ మారిన జీవో నెంబర్ 77 వెంటనే రద్దు చేయాలని కూటం ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అమరావతిలో ఉన్న సెక్రటరీ ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

# పఠాన్.ఇలియాష్ ఖాన్ కు

# చదువు తక్కువ- నైపుణ్యత ఎక్కువ.

**ఎలక్ట్రిక్ బైక్ మార్కెట్లోకి రాక ముందే ఎలక్ట్రిక్ సైకిల్ ను తయారు చేసిన మేధావి**








**ఆత్మకూరు జూలై-11 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణ నివాసి పఠాన్ ఇలియాష్ ఖాన్ ఇందిరా నగర్ లో లేత్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నాడు. చిన్న వయస్సులోనే లేత్ వర్క్ లో పట్టు సాధించాడు, చదివింది ఆరవ తరగతి, కానీ తెలివితేటలు అమోగం పది సంవత్సరాల క్రితమే ఎలక్ట్రిక్ సైకిల్ ను తన సొంత తెలివిని ఉపయోగించి, తయారు చేశాడు. ఒక ఆరవ తరగతి చదివిన అతనికి ఆ ఆలోచన ఆచార్నాత్మకంగా చేసి చూపించే లాగా చేసింది. కానీ ఎటువంటి గుర్తింపు అతనికి లభించలేదు,గుర్తింపు కోరుకోలేదు అప్పుడు కానీ, ఇప్పుడు అతని పరిస్థితి తనపని తాను చేసుకోలేని పరిస్థితిలో షాప్ మూత పడింది. నిత్యం బిజీగా వర్క్ చేసుకొనే మెస్రి అనే పిలుపుకు దూరమై, దాదాపు ఆరు నెలలుగా పనికి దూరమైనాడు, కాలు జారీ పడడంతో తొడ ఎముక విరగడం జరిగిందని అన్నారు. కనుక నైపుణ్యత ఉన్నవారికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని బిఎస్పి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు పల్లె.చంద్రశేఖర్ అన్నారు. అయితే రెండు రోజుల క్రితం డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఇంటర్ చదువే విద్యార్థి నైపుణ్యం వెలుగులోకి రావడంతో ఇలియాష్ ఖాన్ ఆశ్చర్యం పోయాడు. నేను పది సంవత్సరాల క్రితమే ఈఎలక్ట్రాక్ సైకిల్ ను తయారు చేసినాను అని తెలిపారు. నైపుణ్యాని గుర్తిస్తేనే కదా విలువ తెలిసేదని అన్నారు.

# మైనర్ల కు వాహనాలు ఇస్తే వాహన యజమానుల పై చర్యలు .

## గత 6 నెలలో 640 కేసులు నమోదు. -కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 11)**
జిల్లాలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలనే, ప్రజలందరూ జిల్లా పోలీసు వారికి సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. గత 6 నెలలో జనవరి 171 కేసులు , జరిమానా రూ. 91,485. ఫిబ్రవరి 398 కేసులు , జరిమానా రూ. 2,12,930. మార్చి 13 కేసులు, రూ. 65,455. ఏప్రిల్ 9 కేసులు రూ. 45,315, మే 30 కేసులు , రూ. 1,51050. జూన్ 19 కేసులు రూ. 95,665 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కర్నూల్ రైల్వే స్టేషన్లో రైళ్లలో ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలు....





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 11)**
గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కర్నూలు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ ఎక్స్ప్రెస్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 17254 ) ని బోగిలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్త పదార్థాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు, రైల్వే ఆర్‌పీఎఫ్, జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆత్మకూరు జీప్ ఓనర్స్ - డ్రైవర్స్ అసోసియేషన్

**మృతి చెందిన డ్రైవర్ వేణు కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



**పాములపాడు జూలై 11 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలంలోని, నందికుంట గ్రామానికి చెందిన గజ్జలకొండ వేణు అనే డ్రైవర్ బుధవారం నన్నూరు సమీపంలో బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూరు జీప్ ఓనర్స్ %ಅ% డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం డ్రైవర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మృతి చెందిన డ్రైవర్ వేణు కుటుంబానికి ఆత్మకూరు జీపు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు ఆర్థిక సహాయం అందించేందుకు అందరూ ఏకమై ఆర్థిక సహాయంగా రూ.30,000/- రూపాయలను ఇచ్చి, గొప్ప మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జీప్ ఓనర్స్ %ಅ% డ్రైవర్స్ యూనియన్ నాయకులు మున్నా, అన్వర్, ఆర్ చంద్రశేఖరయ్య , హీరో హోండా షోరూం ఓనర్ షబ్బీర్ మరియు సిబ్బంది,కలబండి.మోషే, రాఘవరెడ్డి,పి.సల్మాన్ ఖాన్,పి.షేక్షావలి, నూర్ భాషా, మహబూబ్ బాషా,విజయ్, రాముడు, వాసు, స్వామి, శేఖర్, హరి, శీను, రఫీ,రియాజ్, నాగేష్,రమేష్,అరుణ్, పుల్లయ్య, ముత్యాలు, నజీర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి కృషి

## -నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ



**కర్నూలు ప్రతినిధి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహదారుల విస్తరణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాలన సాగిస్తామన్నారు. కాగా కమిషనర్‌కు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనం ఏజెన్సీని రద్దు చేయండి

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎంవిఎన్ రాజు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ నెంబర్**



**కర్నూలు, ప్రతినిధి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
పేద మధ్య తరగతి విద్యార్థులకు సన్న బియ్యంతో వండిన అన్నం పెట్టాలని, అప్పుడే విద్యార్థులు ఆరోగ్యం బాగా ఉండటంతో పాటు చదువులోనూ రాణిస్తారన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తోందని, కానీ కొన్ని పాఠశాలలో దొడ్డు బియ్యంతో వండుతున్నారని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ మెంబర్ ఎంవిఎన్‌రాజు ఆరోపించారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పేటీఎం 2.0లో భాగంగా కర్నూలు బికాంప్ లోని సిల్వర్ జూబ్లీ క్యాంపస్ నందు బాలబాలికల స్కూళ్లలో పేరెంట్స్ మీటింగ్ జరిగింది. సమావేశం అయిన తరువాత పిల్లల తల్లిదండ్రులకు ఏజెన్సీ వారు సన్న బియ్యంతో వండిన భోజనం కాకుండా లావు బియ్యంతో వండిన అన్నం, నీళ్ల చారు, ఉడికీ ఉడకని గుడ్డు పెట్టారని, దీంతో పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు రాజు యాదవ్ కలెక్టర్‌పి. రంజిత్‌బాషా దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఏజెన్సీ వారు నాలుగు చోట్ల వంటలు వండడం జరుగుతోందని, వారి ఏజెన్సీని రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంవి ఎన్‌రాజు తోపాటు మాలతి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగర అభివృద్ధికి కృషి

## పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



**కర్నూలు ప్రతినిధి జూలై11 (రిపబ్లిక్ న్యూస్ )**
కర్నూల్ నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం అని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీల కు చెందిన అభివృద్ధి పనులకు మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పైలాన్ ను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు 75.70 లక్షలు వెచ్చించి శ్రీనగర్( రూ49 లక్షలు ), అశోక్ నగర్(రూ17 లక్షలు )లలో మురుగు నీటి కాలువలు అభివృద్ధి చేయుటకు మరియు శ్రీకృష్ణ కాలనీ(రూ9.70 లక్షలు) యందు రోడ్డు ఎత్తు పెంచడానికి ఈ నిధులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ను మూడు నెలల లోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజలు మురళి , ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా సమస్యలు అన్నియు తీర్చడానికి మరియు నగర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ సూపర్డెంట్ ఇంజనీర్ శేషసాయి,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,45 వార్డు కార్పొరేటర్ మాణక్యమ్మ , ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎంపీ**





**కర్నూలు ప్రతినిధి జూలై 11 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనీకి చేశారు..పాఠాశాలలో విద్యా బోధన, మధ్యాహ్నం భోజనం అమలవుతున్న తీరును, అక్కడి వసతుల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే తమకు బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ కి వినవించుకున్నారు. బస్సు సౌకర్యం కలిపించడం తో పాటు పాఠాశాలకు కాంపౌండ్ వాల్ ను ఏర్పాటు చేయాలని కోరగా , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.. ఆనంతరం రికార్డులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు అర్థమయ్యే రీతీలో బోధించడంతో పాటు, విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలనీ ప్రిన్సిపల్ సమీరాను కోరారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శనివారం 12 జులై 2025

# ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం

**మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలి -డియంహెచ్ఓ డా.ఈబీ.దేవి**








**అనంతపురం, ఆరోగ్యం, జులై 11 ( రిపబ్లిక్ న్యూస్ ):** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదురుగా విద్యార్థులు మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబీ.దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం , అంతరం అవసరమని, దీన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు , మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు, తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని, తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని, దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం అందరం పాటించాలని, తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం, ఆస్పత్రి ప్రసవాలు, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలన్నారు. ఈ జిల్లాలో ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5,000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5,000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8,000 రూపాయలు, ఏయన్ఎంలకు, యంఎల్హెచ్పిలకు, ఆశాలకు, ఆర్యంఎన్సిఎస్ కౌన్సిలర్స్ లకు ఒకొక్కరికి 2,500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మహ్మద్ రఫీ, ఎచ్ఈఈఓ నాగరాజు, డెమో త్యాగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, పియంఓ నాగన్న, సునీల్, లక్ష్మీనరసమ్మ, వేణు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**తోపుడుబండ్ల మీద కూరగాయలు అమ్ముతూ నిన్నుతన్నిరసన**

**6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల**

**ఎప్పుడు విద్యాశాఖ మంత్రి**

**పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**ప్రకటించిన రియంబర్స్మెంట్ డబ్బులు పేపర్ ప్రకటనలకే పరిమితమా**

**వేలాదిమంది విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహా ధర్నా**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి**




**అనంతపురం,కలెక్టరేట్, జులై 11 ( రిపబ్లిక్ న్యూస్ )** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని ,
పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమంలో భాగంగా నగరంలో వేలాది మంది విద్యార్థులతో తోపుడుబండ్ల మీద కూరగాయలు అమ్ముతూ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తాను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తుంది పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం వచ్చిన రెండు నెలల లోపే విద్యార్థులకు ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న కూడా నేటికీ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు జమ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు, రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో మీరు ప్రకటించిన రియంబర్స్మెంట్ డబ్బులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఉందా అని పేర్కొన్నారు.. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు వారికి ఉద్యోగాలు వచ్చిన పై చదువులకు వెళ్లాలన్న వారికి రావాల్సిన సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యులు ఇవ్వకపోవడంతో వారు ఉద్యోగాలకు వెళ్లలేక పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించలేదని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల పూర్తయి మూడు నెలలు కవస్తున్న నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ నరసింహ యాదవ్ మంజునాథ్ వంశీ చందు నగర కార్యదర్శి ఉమా మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మౌళి వినోద్ నాని సమీర్ రాజేష్ రాజు పవన్ పవన్ తరుణ్ బాబ్జాన్ దిలీప్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లా ఇంటర్ బోర్డు అధికారిగా లాలప్ప



**కర్నూలు ప్రతినిధి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ అధికారిగా (ఎఫ్ఏసి) ప్రభుత్వ కెవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా లాలప్ప ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవోను విడుదల చేసింది. ఈ సందర్భంగా లాలప్ప మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. విద్యార్థుల సంక్షేమమే పరమావధిగా కృషి చేస్తానన్నారు.

## ఇండ్లకు స్మార్ట్ మీటర్లు ను బిగించే విధానాన్ని మానుకోవాలి



**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 11)** ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న భారాలను విరమించుకోండి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్, శుక్రవారం ఇండ్లకు స్మార్ట్ మీటర్లను బిగించే విధానాన్ని కూటమి ప్రభుత్వం మానుకోవాలి ట్రూ ఆఫ్ చార్జీల పేర్లతో ప్రజలపై వేస్తున్న బారాలను విరమించుకోవాలని లొద్ది పల్లె, బైరాపురం, గ్రామాలలో సిపిఎం పార్టీ బృందం ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న సిపిఎం పార్టీ నాయకులు మాసుం భాష, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామస్వామి, నాగరాజు, డప్పు కళాకారుల సంఘం నాయకులు కృష్ణుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ బడా పెట్టుబడిదారుడు ఆదానికి లక్షల కోట్లు కట్టబెట్టేందుకు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గత ప్రభుత్వంలోస్మార్ట్ మీటర్లను బిగించే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 14వ తారీఖున ఓర్వకల్లు కరెంటుఆఫీస్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మద్దిలేటి నారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యంలో సచివాలయం సిబ్బంది



**అవుకు జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** అవుకు పట్టణంలో సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని మూడవ సచివాలయంలో సాయంత్రం 7:30 అవుతున్న సచివాలయం తలుపులు వేయకుండానే తమ పని అయిపోయింది కదా అని బాధ్యత రహితంగా వెళ్లిపోయారు. ఇది చూసిన స్థానికులు సచివాలయంలో సంబంధిత పత్రాలు, కంప్యూటర్లు ఉండగా సిబ్బంది వెళ్లేటప్పుడు కనీస బాధ్యత లేకుండా వెళ్లిపోవడం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న సచివాలయం సిబ్బందిని గాడిన పెట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## జ్యోతిర్ భాను చిరస్మరణీయులు

**- ఆయన కుటుంబం మరెందరికో స్ఫూర్తి**

**- విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** రోడ్డు ప్రమాదంలో జీవన్మృతుడి గా మారిన ఎనిమిది మంది జీవితాల్లో వెలుగులు నింపిన శొంఠి జ్యోతిర్ భాను వారి నివాసానికి శుక్రవారం విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య వెళ్లి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆవయవదానానికి గౌరవ సూచికంగా కుటుంబ సభ్యులను సత్కరించి, జీవన్దాన్ ధ్రువీకరణపత్రాన్ని అందజేశారు. జీవన్దాన్ పథకం కింద రూ. 10 వేల అంత్యక్రియల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓ గొప్ప వ్యక్తిని కోల్పోయిన ఆ కుటుంబం విషాదంలోనూ అవయవదానానికి ముందుకు రావడంతో ఎన్నో జీవితాల్లో వెలుగులు నిండాయని, ఈ కుటుంబ సభ్యులు అవయవ దానం ప్రాధాన్యతను తెలియజే యడంతో పాటు ప్రజల్లో స్ఫూర్తి ని నింపారని పేర్కొన్నారు. అవసరమైన వారికి జీవితపు అమూల్యమైన బహుమతిని అందించడానికి స్ఫూర్తిని వ్యాపింప చేశారని పేర్కొన్నారు.

# దేవాలయ భూములను పరిరక్షించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**







**అనంతపురం, కలెక్టరేట్, జులై 11 (రిపబ్లిక్ న్యూస్ ):** జిల్లాలో దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,903 ఎకరాల వరకు దేవాలయ భూములు ఆక్రమణలకు గురి కావడం జరిగిందని, వాటిని ఆక్రమణల నుంచి తొలగించి పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దేవాదాయ శాఖ భూములు ఎన్ని ఉన్నాయి, అవి సాగులో ఉన్నాయా లేదా, ఎంత భూమి సాగులో ఉంది అనేది చూసుకొని, అన్ని భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. దేవాలయాల భూములనుంచే దేవాలయానికి ధూప, దీప, నైవేద్యానికి అవసరమైన నిధులు సమకూరడం జరుగుతుందన్నారు. దేవాలయాల భూములను మండల ఇంచార్జిల ద్వారా కౌలుకు ఇచ్చేలా చూసి వాటిని సాగులోకి తీసుకురావాలని, భూములను సాగు చేసే కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి దేవాలయాల భూములను భూసేకరణ చేయగా, వాటికి సంబంధించిన పెండింగ్లో గల నష్టపరిహారం వచ్చేందుకోసం చర్యలు చేపట్టాలన్నారు. అన్ని దేవాలయాల భూములను లీజుకి ఇచ్చేలా చూడాలని, అందులో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరెడ్డి, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎండోమెంట్ గుంతకల్ ఈవో మఠం మల్లికార్జున, కసాపురం ఏఈఓ, ఈవోలు, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 8,5 వ సచివాలయ పరిధిలో "ఫ్రైడే డ్రైడే"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాను సారం నందిగామ పట్టణ పరిధిలోని 8 వ సచివాలయ, 5 వ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" గా సంబోధిస్తూ దోమల పెరుగుదలని అరికడదాం, దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వంటి వ్యాధులు రాకుండా కాపాడుకుందాం అలాగే ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డి ఓ బాలకృష్ణ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు, పట్టణ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, సీనియర్ తెదేపా నాయకులు వన భోతుల శ్రీరామ్, కూటమి నాయకులు వార్డు సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో అభివృద్ధి పరవళ్ళు

### -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్ళు తొక్కుతున్నాయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో 5వ వార్డు వైవై కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, లక్షల కోట్ల మేర రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుందని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే పింఛన్లను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ రూ.15,000 చొప్పున అందించామన్నారు. ఇచ్చిన హామీ మేరకు దీపం 2 పథకాన్ని అమలు చేశామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలుకు రంగం సిద్ధం చేశారని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సేవ అమల్లోకి వస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోతే

# 12 అర్ధరాత్రి నుండి సమ్మె చేస్తాం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)** రేపు సాయంత్రం లోపు ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే. జులై 12 అర్ధరాత్రి నుంచి పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె బాట. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని. 6వ రోజు నందిగామ పట్టణం పురవీధుల్లో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుకులు బచ్చలకూరి లాజర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి దసవరపు సైదా, పరిమి రవి, శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్, కండెల శ్రీను, దాసు, బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే మా ప్రధమ కర్తవ్యం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గయ్యపేట పట్టణంలో, సీతారామపురం నకు చెందిన గంధం పద్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు లీకేజీ కారణంగా అగ్నిప్రమాదం జరగడంతో వారి ఇల్లు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సీతారామపురం వెళ్లి గంధం పద్మా కుటుంబాన్ని పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తగిన సాయం అందించేందుకు తక్షణం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా ప్రజలు అప్ర మత్తంగా ఉండాలి, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని అన్నారు. ఆర్థిక సాయం, అవసరమైన పునరుద్ధరణ చర్యల కోసం సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వెంటనే సహాయం అందిస్తామని తెలిపారు. ప్రజల భద్రతే మా ప్రధమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, 9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం- రైతుల ప్రభుత్వం

### త్వరలో అన్నదాత సుఖీభవ రైతులు ఖాతాల్లో డబ్బులు జమ - గడప,గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న వీరంకి వీరాస్వామిన్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు 10వ రోజు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం మునగ చర్ల గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్యకి ఆదేశాలు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించి సంవత్సర కాలంలో ప్రభుత్వ



పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ ఈ యొక్క కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ గరిమెడి సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరు నాగేశ్వరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పెమ్మసాని అశోక్, గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య, నల్లజాల రాంబాబు, నల్లజల నాగేశ్వర రావు, చంద్రప్రసాదు చిరు మామిళ్ల రాము, దిగుమతి పిచ్చయ్య, ఉమ్మినేని వేదాద్రి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోర్టుల ప్రాంగణంలో లీగల్ సర్వీస్ కమిటీ మీడియేషన్ కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ కోర్టుల ప్రాంగణంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ 16వ అదనపు జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఏర్పాటు చేసిన మీడియేషన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్. ఈ సందర్భంగా షేక్ రియాజ్ జడ్జి మాట్లాడుతూ రెండు వర్గాల మధ్య, కక్ష దారుల మధ్య ఉన్న అఘాదాన్ని తొలగించి మధ్య వర్తిత్వం ద్వారా వారికి తెలియపరచి వారిని రాజీ పడే విధముగా చేయటమే ఈ మీడియేషన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, మధ్య వర్తిత్వం యొక్క లక్ష్యం వివాదాస్పదమైన అంశాలను పరిశీలించి ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రాజీ చేయటమే ఈ మీడియేషన్ యొక్క లక్ష్యం అని, పార్టీలు వారి యొక్క సమస్యలు పరిష్కరించటానికి చర్చించ టానికి అనుకూలమైన వేదిక అని ఎన్నో సంవత్సరముల నుండి ఉన్న కేసులను సత్వర



పరిష్కరించటానికి కక్ష దారులకు అర్థమయ్యే రీతిలో చర్చించుకోవటానికి అనుకూలమైన వేదిక అని ఎన్నో సంవత్సరముల నుండి ఉన్న పెండింగ్ కేసులలో సమస్యలను పరిష్కరించి వారికి అనువైన పరిష్కార మార్గం చూపించడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మన కోర్టులలో అద్దంకి మణిబాబు, షేక్ ఆజాద్, కోయ దివ్య, న్యాయవాదులు ఈ మీడియేషన్ ట్రైనర్స్ గా ఉన్నారని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశం లో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగంటి జీవరత్నం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టి జరుగుతుందని కక్ష దారులకు వారి యొక్క సమస్యలు తెలుసుకుని ఈ మీడియా ద్వారా సమస్యలను పరిష్కరించటమే ముఖ్య ఉద్దేశమని ఇరువర్గాల కక్ష దారుల యొక్క రాజీమార్గమే రాజ మార్గమని అందుకు ఖర్చు సమయం వృధా కాకుండా స్నేహపూరితమైన వాతావరణం లో అందరూ కలసి ఉండవచ్చు ను అని అన్నారు. బార్ ట్రెజరర్ మాదుగుల స్టాలిన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వేల్పుల కిషోర్, దారెల్లి అరుణ్ కుమార్, కస్తాల చరణ్, తాడేపల్లి కాంతారావు, మాజీ ఏపీపీ నంద్రు శ్రీరామ్ మూర్తి, షేక్ సైదా, షేక్ దాదా హుస్సేన్, గుడిసె సుమన్, బొబ్బిలిపాటి భాస్కరరావు, యరగొర్ల రామారావు, శెట్టి వెంకటేశ్వర్లు, కక్ష దారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జడ్జిగారు కక్ష దారులకు రాజీ చేసుకునేందుకు కరపత్రాలను పంచినారు.

# పరామర్శల పేరుతో జగన్ అశాంతి, అలజడులు సృష్టించే ప్రయత్నం

### టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

- **నిత్యం ఏదో ఒక గొడవ సృష్టించే చిల్లర మనస్తత్వంతో జగన్ పన్నుతున్న కుయుక్తులు ప్రజలు గమనిస్తున్నారు.**
- **కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారు.**
- **ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారు.**
- **ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు తన వ్యూహ కర్తలతో 200 మెయిల్స్ పెట్టించారు.**
- **11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డి బుద్ధి మారలేదు**
- **గత ఐదేళ్లు విధ్వంసం చేసి.. మళ్లీ కుయుక్తులు పన్నుతున్న జగన్ వ్యూహకర్తలను అరెస్ట్ చేయాలి**
- **కూటమి ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు**
- **దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం**
- **ఏపీలో కూటమి సుపరిపాలన, సంక్షేమ పథకాలు జగన్ కుయుక్తులపై ప్రజల ఆగ్రహం**



**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల సంతోషాన్ని చూరగొంటున్న వేళ, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అశాంతి, అలజడులు సృష్టించేందుకు పరామర్శల పేరుతో కుయుక్తులు పన్నుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కూటమి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలోని వస్త్రలత కాలనీ ట్రిబుల్ ఎస్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దింటి దాసమ్మ, గొర్లె ప్రశాంతం కుమార్ కుటుంబాలను కలిసి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతు, రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే, జగన్ తన వ్యూహకర్తలతో కలిసి 200 పారిశ్రామికవేత్తలకు మెయిల్స్ పంపించి పెట్టుబడులు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపంచారు. ఈ చర్యలను ప్రజలు గమనిస్తూ, జగన్ చిల్లర మనస్తత్వంతో నిత్యం గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు సంతోషాన్ని అందిస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా 'తల్లికి వందనం' వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అయితే గత ఐదేళ్లలో విధ్వంసం సృష్టించిన వైసీపీ, మళ్లీ కుట్రలు పన్నుతూ రాష్ట్ర పురోగతిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని, దీనిపై జగన్ వ్యూహకర్తలను అరెస్ట్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైనా జగన్ రెడ్డి బుద్ధి మార్చుకోలేదని, ఆయన అశాంతి సృష్టించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. గొల్లపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పీటీఎం 2.0 కార్యక్రమంలో పాల్గొని, పాఠశాలకు 10 వేల రూపాయల విరాళాన్ని అందజేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుండగా, జగన్ రెడ్డి రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, వైసీపీ రాజకీయ హీనతను ఎండగడుతున్నారని దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా పయనిస్తుండగా, కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత సంక్షేమం, సంతోషం అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# విష జ్వరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

- **ప్రజా భాగస్వామ్యంతో ఊరూవాడా డ్రైడే ఫ్రైడే కార్యకలాపాలు**
- **సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **విచక్షణా రహిత ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి తూట్లు**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాల కట్టడికి క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామని. ప్రజా భాగస్వామ్యంతో ఊరూవాడా డ్రైడే ఫ్రైడే కార్యకలాపాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ. విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడులో జరిగిన డ్రైడే ఫ్రైడే – సీజనల్ వ్యాధుల అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే దుష్పరిణామాలను వివరించారు. ప్రజలు పర్యావరణహిత క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వంటివి వినియోగించాలని సూచించారు. ప్రజలకు సరఫరా చేస్తున్న రక్షిత తాగునీటి




ప్రమాణాలను స్వయంగా పరీక్షించారు. పీహెచ్ విలువతో పాటు వివిధ సేఫ్ లెవెల్స్‌ను పరిశీలించారు. మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి జ్వరాలు బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. ఒకవేళ ఏదైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిల్వ నీటిని గుర్తించడం. వాటిని శుభ్రపరచడం. నీటి నిల్వలపై మూతలు పెట్టడం ద్వారా డెంగీ రాకుండా నివారించవచ్చన్నారు. డ్రెయినేజీ వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని. క్రమంతప్పకుండా పారిశు



ధ్య కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చూడాలని. యజమానులకు తక్షణమే నోటీసులు ఇచ్చి, మొక్కలు పెంచేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.
కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.గంగారత్నం, డీఎల్‌పీవో రాఘవన్, ఎంపీడీవో విగిన్స్, ఈవో పీఆర్‌డీ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ శాంతి మార్గాన్ని అనుసరించే ప్రజా సంఘాల నాయకులు పిటిఎం. శివప్రసాద్ పై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తేయాలి

## : ప్రజా సంఘాల డిమాండ్!



**చిత్తూర్ జిల్లా , పలమనేరు 11జూలై ( రిపబ్లిక్ న్యూస్ )**
అన్నమయ్య జిల్లా, మదనపల్లి ప్రాంతంలో శాంతియుతంగా బౌద్ధ అహింసా మార్గంలో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు పి.టీ.ఎం శివ ప్రసాద్ మరియు బౌద్ధులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేర్ పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు డివిజన్ కార్యదర్శి మణి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జాతీయ మానవ హక్కులు జిల్లా అధ్యక్షులు, డివి మునిరత్నం, మహిళా నాయకురాలు రత్నమ్మ, సరస్వతి,యువజన సంఘం జిల్లా నాయకులు సోమశేఖర్, బిల్డింగ్ కార్మిక నాయకులు సాంబశివ, రైతు సంఘం నాయకులు సుబ్బన్న, పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకులు గురు రాజా, టైలర్ అసోసియేషన్ నాయకులు సూర శ్రీనివాసులు, హమాలీల నాయకులు ఆనంద్ , మైనార్టీ నాయకులు అమానుల్లా, సర్దార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి వద్ద బౌద్ధ కొండపై ఇటీవల కాలంలో కొంతమంది దుర్మార్గులు బుద్ధ విగ్రహం తల నరికి, మొండెం ను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని అక్కడ ప్రజాసంఘాలు ముక్తకంఠంతో చెబుతున్నప్పటికీ పోలీసులు పొంతన లేని మాటలు చెబుతూ కాలహరణ చేయడం సబబు కాదన్నారు. పోలీసులు తీరును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పి.టి.ఎం శివప్రసాద్ తో పాటు బౌద్ధులు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు ప్రకారం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే జిల్లా ఎస్పీ ఆదేశాలను అందుకున్న మదనపల్లి పోలీసులు రెచ్చిపోయి నిరసనకారులను పోలీస్ స్టేషన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్బంధించి ఆపై మూడు కేసులు బనాయించడం సరికాదన్నారు. జరిగిన సంఘటనపై ప్రజలు ఫిర్యాదు చేస్తే దానిపై సమగ్ర విచారణ జరిపి దోషులను పట్టుకొని శిక్షించాల్సింది పోయి తప్పు చేసిన వారిని వదిలి న్యాయం చేయమని నిరసన తెలుపుతున్న నాయకులపై తప్పుడు కేసులు బనాయించడం చూస్తుంటే పోలీసులు ప్రజాస్వామ్యంలో మానవ హక్కులను ఉల్లంఘించడమేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు పౌర హక్కులను కాపాడాల్సింది పోయి అప్రజాస్వామికంగా వ్యవహరించి శిబిరాన్ని ధ్వంసం చేయాలని ఆదేశాలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు బుద్ధ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాదులను పట్టుకునే దిశగా విచారణ కొనసాగించాలని, దళిత నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విగ్రహాలపై దాడి చేసి ధ్వంసం చేస్తూ కులాలకు మతాలకు చిచ్చులు పెడుతున్న మతోన్మాదులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశ ,రాష్ట్రాల్లో దళితుల హక్కులు హరిస్తూ విపరీతమైన దాడులు చేస్తున్నారని వీటన్నిటికీ ప్రభుత్వాలు, కారణమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ శెట్టి, సురేష్, ప్రసాద్, శివాజీ, మొగిలమ్మ, జై లక్ష్మి, వెంకటరమణ. శివ, తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు అంబేద్కర్ ఎస్. సి. గురుకుల జూనియర్ కళాశాల ను సందర్శించిన ఎస్ సి / ఎస్. టి. విజిలెన్స్ కమిటీ మెంబర్ డాక్టర్ శేషాద్రి










**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 11జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈరోజు చిత్తూరు జిల్లా పలమనేరు లోని అంబేద్కర్ ఎస్ . సి .గురుకుల జూనియర్ కళాశాల ను చిత్తూర్ జిల్లా ఎస్ సి / ఎస్. టి. విజిలెన్స్ కమిటీ మెంబర్ శేషాద్రి సందర్శించారు, శేషాద్రి విద్యార్థులని ఉద్దేశించి చదువు ప్రాముఖ్యత పై వారికి చైతన్యపరిచారు, "పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులతో వారి సౌకర్యాలు మరియు హాస్టల్ వసతులు గురించి అడగడం జరిగింది. విద్యార్థులు డి. వి. ఎం. సి. మెంబెర్ సృషాద్రి తో మాట్లాడుతూ తమకు అన్ని వసతులు తో బాటు టీచర్స్ అందరూ అందుబాటులోనే ఉంటూ తమకు అవసరమైనప్పుడంతా చదుకోవడంలో సహకరిస్తూ, సూచనలు సలహాలు ఇస్తూ సమర్థవంతంగానే తమకు తొడ్పాటు ఇస్తుంటారు అన్నారు, ఇక్కడ విద్య అభ్యసిస్తున్న మొత్తం 640 బాలికలు కోసం ఇక్కడ నివాసం వసతులు అందుబాటులో ఉన్నాయ్ అనీ ప్రిన్సిపాల్ తెలియచేశారు , విద్యార్థులు DVMC మెంబెర్ శేషాద్రి తో కరాచలనంలో భాగంగా తమకు హాస్టల్ లొ నీటి వసతి సమస్య ఉందంటూ,తాము కాలేజీకి ట్యాంక్ తో నీరు తొలించుకొంటవున్నాము, కావున బోర్ రిపేర్ చేసి ఇవ్వవలసిందిగా కలెక్టర్ గారి దృష్టికి తమ సమస్యని తీసుకువెళ్లాలని కోరారు. ఈ కరాచలనంలో టీచర్స్, ప్రిన్సిపల్ పద్మావతి మరియు వార్డెన్ పాల్గొనడం జరిగింది. శేషాద్రి విద్యార్థులుతో మాట్లాడుతూ ఈ సమస్యని కలెక్టర్ దృష్టి కి తీసుకు వెళ్తాను అని మాటిచ్చారు.

# ఒకేరోజు ఇద్దరు రైతులు మృత్యువాత

## అప్పుల బాధ తాళలేక ఒక రైతు ఆత్మహత్య -గుండెపోటుతో మరో పొగాకు రైతు మృతి

**బండి ఆత్మకూరు,జులై 11, (రిపబ్లిక్ న్యూస్):-**
బండి ఆత్మకూరు మండలంలోనీ రెండు వేరువేరు గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులు ( ఒకరు ఆత్మహత్య, మరొక రైతు గుండెపోటు ) మృతి చెందడం అందరిని కలచి వేస్తోంది. మృతులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఈర్నపాడు గ్రామానికి చెందిన ఖాతా పెద్ద వెంకటసుబ్బయ్య 49 అనే రైతు అప్పుల బాధ తాళలేక బలవన్మరణానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆయనకు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండేది. దీనికి తోడు మరో 13 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తూ జీవనం సాగించే వారు. అయితే పంటలు సాగు చేసేందుకు అప్పులు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టి వరి పైరు సాగు చేసినప్పటికీ వేసిన పంట సరిగా చేతికి అందక, పండిన పంటకు గిట్టుబాటు ధర దక్కక, చేసిన అప్పులు తీరక, చివరకు అప్పులు తీర్చే మార్గం కనిపించక పోవడంతో బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు సుమారు 20 లక్షలకు పైగా అప్పు ఉండటంతో ఇప్పటికే ఆయన తనకు జీవనాధారమైన వ్యవసాయ భూమిలో ఒక ఎకర భూమి వేరే వాళ్లకు విక్రయించి అప్పు చెల్లించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇంకా లక్షల్లో అప్పు మిగిలి ఉండడంతో అప్పు తీర్చే మార్గం కనిపించకపోవడంతో గురువారం సాయంత్రం ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి కుమారుడు వెంకట సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.



బలవన్మరణానికి పాల్పడిన పెద్ద వెంకటసుబ్బయ్య (ఫైల్ ఫోటో)



మృతి చెందిన పొగాకు రైతు రమణారెడ్డి ( ఫైల్ ఫోటో)

### గుండెపోటుతో పొగాకు రైతు మృతి

అలాగే మండలంలోని ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే పొగాకు రైతు గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సుమారు 13 ఎకరాల్లో పొగాకు సాగు చేశాడు. అయితే పొగాకు ఆశించిన స్థాయిలో దిగుబడి రాక, పండించిన పొగాకు అమ్ముడు పూక పోవడంతో ప్రతిరోజు మనోవేదనకు గురవుతుండేవాడని వారు వివరించారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఒకసారిగా గుండెపోటు సోకడంతో అపస్మారక స్థితికి చేరుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఒకే రోజు బండి ఆత్మకూరు మండలంలో ఇద్దరు రైతులు మృత్యువాత పడటం అందరిని కలిసివేస్తుంది.

# స్కూల్ బ్యాగుల పంపిణీ





**కలకడ మండల్ 11 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
నేడు కలకడ మండలం, కోన గ్రామంలో కోన ,బంగారు పల్లి, గంగిరెడ్డి గారి పల్లి లో ప్రాథమిక పాఠశాలల్లో మరియు అంగన్వాడీ స్కూళ్లలో సుమారు 250 మంది విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేనేత కార్మిక చెంగల శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో కలకడ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచులు సిబ్బాల చంద్రమోహన్, గుదిటి త్యాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూళ్లలో విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించి, విద్యార్థులు చదువుల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా చెంగల శివశంకర్ విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగు రైతు అధ్యక్షులు ఎం. వి.బాబు నాయుడు, చేనేత కార్మికులు గుదిటి గురుస్వామి బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అంబులెన్స్ లు ప్రారంభించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
రాజాష్ ఆచ్చారి, జేఎంసి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు ఉచిత అంబులెన్స్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం పద్మావతి మెడికల్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఎంతో దూరం నుంచి స్విమ్స్ కు వచ్చే పేదలు అంబులెన్స్ వినియోగానాకి వేల రూపాయలు చెల్లించ లేక ఇబ్బంది పడుతుండటంతో జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజేష్ ఆచ్చారి బృందం, జేఎంసి ట్రస్ట్ ఉచిత అంబులెన్స్ లు ప్రారంభించాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేదలకు ఈ అంబులెన్స్ లు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన చెప్పారు. డిజిల్ ఖర్చు, డ్రైవర్ బత్తా మినహా ఎటువంటి చార్జీలు చెల్లించాల్సిన పని లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, బాలిశెట్టి కిషోర్, తిరుత్తుణి వేణుగోపాల్, దూది శివ, పగడాల మురళీ, కొండా రాజ్మోహన్, బాబ్జీ, జానకిరామ్ రెడ్డి, శ్రావణ్, లక్ష్మీ, రవి, చరణ్ , లోకనాథం, దుర్గం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ టార్గెట్ గా సోషల్ మీడియాలో మితిమీరుతున్న ఫేక్ అకౌంట్స్ .




**తిరుమల జూలై 11(రిపబ్లిక్ న్యూస్)**
ఏకంగా టీటీడీ ఈవో శ్యామలరావు పేరుతో ఫేస్ బుక్ లో నకిలీ అకౌంట్ సృష్టించిన వైనం.ఆ అకౌంట్ ద్వారా అక్రమంగా ఆర్థిక లావాదేవీలు జరిగాయా..?
టీటీడీకి సంబంధించినతప్పుడు సమాచారం ప్రచారం చేసారా...? అనే కోణంలో విచారిస్తున్న టీటీడీ విజిలెన్స్ విభాగంసోషల్ మీడియాలోఫేక్ అకౌంట్స్ పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి, సైబర్ నేరగాళ్ళపై చర్యలు తీసుకుంటున్న టీటీడీ విజిలెన్స్, పోలిసులు టీటీడీ అధికార వెబ్సైట్, యాప్ మినహా మరే ఇతర వాటిని, వ్యక్తులను నమ్మి మోసపోవద్దని భక్తులకు సూచిస్తున్న టీటీడీ.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

## ట్రాఫిక్ యస్.ఐ.నరేష్ , ఎ.యస్.ఐ.శ్రీనివాసరావు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ సిపి. రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి, ఏవిఎల్, ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఏసిపి. తిలక్ పర్యవేక్షణలో ట్రాఫిక్ యస్.ఐ, నరేష్ , ఏ.యస్.ఐ. శ్రీనివాసరావు ట్రాఫిక్ పోలీసులు తలకు హెల్మెట్ ధరించడం పై వాహన దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణ శివారు వై – జంక్షన్ దగ్గర గురువారం రోజున ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాపాయం నుంచి రక్షణ పొందాలని నందిగామ పట్టణ ట్రాఫిక్ యస్.ఐ. నరేష్ అన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వారి వాహనాలకు జరిమానా విధించారు. ట్రాఫిక్ ఎస్ఐ.నరేష్ మాట్లాడుతూ వాహనదారుడు ఇంటి నుండి బయలుదేరే టప్పుడు వాహనంతో పాటు హెల్మెట్ తప్పనిసరి తలకు ధరించాలని ప్రమాదం జరిగే సమయంలో హెల్మెట్ తలకు గాయం కాకుండా కాపాడు తుందని ఈ విషయంపై పలు మార్లు అవగాహన కల్పించిన మార్పు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైన్ కట్టే బదులు హెల్మెట్ కొని తలకు ధరించమని కోరారు. ప్రమాద సమయంలో తలకు దెబ్బలు తగలడం వల్ల ప్రాణాలను కోల్పోతున్నారని దీనికి హెల్మెట్ ధరించక పోవడమే ప్రధాన కారణం అని అన్నారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతోప్రమాదాలు బారిన పడుతున్నారని దయచేసి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేనిచో చర్యలు తప్పవని యస్.ఐ. నరేష్ అన్నారు.

# గంజాయి అక్రమ రవాణా నిర్మూలనలో భాగంగా నంద్యాల రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు





**నంద్యాల క్రైం, జూలై 11, (రిపబ్లిక్ న్యూస్):** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా శుక్రవారం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా 17330 విజయవాడ %శీ% హుబ్లీ ప్యాసింజర్ రైల్ తో పాటు నంద్యాల రైల్వే స్టేషన్ లో వెయిటింగ్ హాల్, పార్సిల్ ఆఫీస్ , క్యాంటీన్లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం, అనుమానం ఉన్న పలు రైలు బోగిలను తనిఖీలు చేశారు. నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలములో భాగంగా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. డ్రగ్స్, మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి, ఈగల్ టీం సిబ్బంది, స్పెషల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు గంగయ్య యాదవ్, కుమారి ఆర్. పి.ఎఫ్. సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ,నియోజకవర్గ స్వేరోస్ నెట్వర్క్ నూతన కమిటీ ఏర్పాటు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై12రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం లో స్వేరో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.అసెంబ్లీ ఇంచార్జ్ - గరంపల్లి లక్ష్మన్ స్వేరో అధ్యక్షునిగా - కోస్గి శ్రీనివాస్ స్వేరో వైస్ ప్రెసిడెంట్ - బేగరి మల్లేష్ స్వేరో జనరల్ సెక్రటరీ - తోంట నరేష్ స్వేరో ట్రెజరర్ - హృదయ్ చరణ్ స్వేరో ఆర్గనైజింగ్ సెక్రటరీ - నందికంది సందీప్ స్వేరో,సదాశివపేట మండలం ప్రెసిడెంట్- పెద్దింటి అజయ్ స్వేరో ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు స్వేరో లతోకమిటీ నిర్మాణం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీబీపేట్ కె రాజు స్వేరో, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్ స్వేరో, స్పోక్స్ పర్సన్ మల్లేష్ గౌడ్ స్వేరో పాల్గొన్నారు.

# పురమిత్ర యాప్ ద్వారా ఇంటివద్దే మున్సిపల్ సేవలు పొందండి.

## ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించండి. -కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి జులై 11(రిపబ్లిక్ న్యూస్)** మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పురమిత్ర యాప్ ద్వారా మీ ఇంటివద్దే సేవలు పొందవచ్చునని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కు ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. శుక్రవారం నగరంలోని తిరుమల రెడ్డి నగర్ వార్డుల్లో ఇంటింటి సర్వే ను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నివసిస్తున్న వారి స్థితి గతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. పేదరికంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తగు సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. సిబ్బంది త్వరగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర యాప్ ను ప్రజలందరూ డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ యాప్ ద్వారా మీరు ఇంటినుండే అని ఇచ్చే పిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానిక ముఖ్య అతిథులుగా హాజరైన

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ డీసీసీబీ చైర్మన్,



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై12రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మధు సుదన్ రెడ్డి గారి అధ్యక్షతన ఈరోజు జరిగిన కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానిక ముఖ్య అతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్, బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ మరియు కామారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీమతి అమృత , మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ ఈ సమావేశంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లాలోని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గాల వారిగా బాన్సువాడ అధ్యక్షులు శ్రీ సయ్యద్ మన్సూర్,కామారెడ్డి అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ , ఎల్లారెడ్డి అధ్యక్షులు శ్రీ సర్దార్ నాయక్ గారు, జుక్కల్ అధ్యక్షులు ఇమ్రోజ్ ,కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు : కృష్ణారెడ్డి, పుప్పాల అభిషేక్, అజీమ్, అబు,అజ్మత్ గార్లు మరియు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు,యువజన నాయకులు. పాల్గొన్నారు

## అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై12రిపబ్లిక్ న్యూస్** నారాయణపేట నియోజకవర్గంకల్హేర్ మండలంపీఆర్టీయూ-2025 సభ్యత్వ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కల్హేర్, మాసాన్ పల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్, మండల కార్యవర్గ సభ్యులు హన్మంతు, శివభార్గవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రవీంద్ర ప్లే స్కూల్ లో ఘనంగా

## ఆషాడ మాస బోనాల మహోత్సవాలు





**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జులై 11( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ని సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు, పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం పాఠశాల నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజు వేషాలు, అమ్మవారి వేషధారణ లతో చూపరులను అలరింపజేశాయి.తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలపై పిల్లల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహిస్తామని పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్స్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు - రజిత, జె. హరిచరణ్ రావు - మౌనిక, బి. హరిచరణ్ రావు, బి. అజిత, జె. రాజు, కె. కిషన్, రవళిలతో పాటు గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ జన్మదిన వేడుకలు,

### సంధినేని మహేంద్ర నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 11 (రిపబ్లిక్ న్యూస్)**
కర్ణాటక ఎమ్మెల్సి నాగరాజు యదవ్ జన్మధిన వేడుకలు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ సందవేణి మహేందర్ నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు యాదవ సంఘం నాయకులు మరియు ఎమ్మెల్సి నాగరాజు యాదవ్ అభిమానులు పాల్గొన్నరు ధర్మారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సంజీవని హాస్పటల్ డాక్టర్ రాజు(%వీదీదీూ%)పేషెంట్లకు జన్మదిన వేడుకల సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు మహేందర్,ఒబ్బిడి స్వామి తదితరులు పాల్గొన్నారు కరీంనగర్ జిల్లాలోని యాదవ సంఘం మహిళా నాయకురాలు గీతాంజలి ఆధ్వర్యంలో ఘనంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా,ఘనంగా ఎమ్మెల్సి నాగరాజు యదవ్ జన్మదిన వేడుకలు, యాదవ సంఘం నాయకులు, నిర్వహించారు హైదరాబాద్ లో మహేంద్ర నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో అందులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో శశి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో

## బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు

### జగిత్యాల జిల్లా రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**రాయికల్. జూలై 11.( రిపబ్లిక్ న్యూస్):**ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షుతన నిన్నటి రోజు ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన సందర్భంగా గౌరవ నీయులైన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మ్యాకల రమేష్ ఆధ్వర్యంలో. రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, సంబరాలు నిర్వహించడం జరిగింది.
సామాజిక న్యాయం కోసం బిసి రిజర్వేషన్లు అంశానికి ముందడుగు వేసి అందరిని భుజం తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్లేటి జలంధర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య రాకేష్ నాయక్ , ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ కొయ్యడి మహిపాల్ రెడ్డి ఎద్దండి భూమారెడ్డి భూమా గౌడ్ బత్తిని భూమయ్య తలారి రాజేష్ బాపురపు నర్సయ్య పాశం భూమయ్య కోల రవి శివ పొన్నం శ్రీకాంత్ గౌడ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

### కౌన్సిలింగ్ నిర్వహించినా ... గ్రేట్ 3 ఏ ఎన్ ఎమ్ ల బదిలీలకు

# డీఎంహెచ్ఓ మొండి చేయి

- కౌన్సిలింగ్ వ్యవహారం - కాసులు కురిపించిందా ...
- ఇదే ' నా ' పద్ధతి - వైద్యాధికారి నిర్లక్ష్య వైఖరి ...
- కలెక్టర్ కార్యాలయం ముందు గ్రేట్ 3 ఏ ఎన్ ఎమ్ లు ధర్నా
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి







**ఉమ్మడి అనంతపురం జిల్లా, ప్రతినిధి, జులై 11 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రేడ్ 3 ఏ ఎన్ ఎమ్ లు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా
రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేష్ లు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ... సచివాలయ గ్రేడ్ 3 ఏ ఎన్ ఎమ్ లకు రీ కౌన్సిలింగ్ నిలిపివేయాలనే ఒక ఆలోచనతో జిల్లా వైద్యాధికారి ప్రత్యేకంగా ఒక ఫైల్ ను తయారు చేశారని , ఆ ఫైల్ మొత్తం జిల్లా కలెక్టర్ కు చేరిందని తెలియజేశారు. గతంలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో బదిలీ కౌన్సిలింగ్ రద్దు చేసి మరీ కొత్తగా కౌన్సిలింగ్ చేస్తారని జిల్లా వ్యాప్తంగా చర్చించుకుంటున్నారన్నారు.
జిల్లాలో దాదాపు 800 మందికి పైగా ఏఎన్ఎం లు గందరగోళ పరిస్థితులలో ఆందోళన చెందుతున్నారన్నారు.
ఈ విషయాన్ని గత వారం రోజులుగా అధికారుల దృష్టికి తీసుకుపోయారు. అయ్యా కౌన్సిలింగ్ ప్రకారమే బదిలీ చేశారు. జిల్లా వైద్యాధికారి బదిలీల నియామక పత్రాలను గ్రేట్ 3 ఏఎన్ఎమ్ లకు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లా వైద్యాధికారి నియామక పత్రాలను నిలుపుదల చేసి మళ్లీ రీ కౌన్సిలింగ్ పేరిట కౌన్సిలింగ్ నిర్వహించే దిశగా కుట్ర పన్నుతోందన్నారు. రీ కౌన్సిలింగ్ ఏ పద్ధతిలో నిర్వహిస్తున్నారు అనేది ప్రశ్నార్థకంగా మిగిలినా ...పెద్ద ఎత్తున అవక తవకలు జరిగాయని వాటిని కప్పిపుచ్చేందుకు వైద్యాధికారి ప్రయత్నిస్తుందన్నారు. ఈ అవక తవకల పైన న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అయితే జిల్లా కేంద్రంలో ఇంత జరుగుతున్నా కలెక్టర్ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. కలెక్టర్ , వైద్యాధికారి కనీసం ఒక ప్రకటన కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఎన్ ఎమ్ లు భయాందోళనలో కొట్టుమిట్టాడుతున్నా డి ఎం హెచ్ ఓ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వెంటనే బదిలీ నియామక పత్రాలను ఏఎన్ఎమ్ లకు ఇచ్చి తమని విధులలో చేరేందుకు సగరించాలని తెలిపారు. కలెక్టర్ డి ఎం హెచ్ ఓ లు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

### రీ కౌన్సిలింగ్ మాకు వద్దే వద్దు

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.రజిని**





కౌన్సిలింగ్ రోజున అందరికీ బదిలీ నియామకాలను ఖరారు చేశారు. అందులో భాగంగానే దాదాపుగా 15 రోజులు గడుస్తున్నా నియామక పత్రాలను మాకు ఇవ్వలేదు అయితే రీ కౌన్సిలింగ్ మాకు వద్దే వద్దని తెగేసి చెప్పారు. సచివాలయ ఏఎన్ఎమ్ లుగా మేము అన్యాయమైపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాక , శతమతమవుతూ విధులను నిర్వర్తిస్తున్నా ... గ్రేట్ 3 ఏఎన్ఎమ్ లను, తోటి గ్రేట్ 2 ఏఎన్ఎమ్ లు చులకన భావంతో చూస్తుండడంతో తాము ఎదుర్కొంటున్న అవమానాలను, సూటి పోటు మాటలను వినలేక పోతున్నామంటూ వాపోయారు. మేము గ్రేట్ 3, వాళ్లు గ్రేట్ 2 కాబట్టి వాళ్లకు సబ్ సెంటర్ కు బదిలీ చేయాలన్నారు.
వాళ్లు సబ్ సెంటర్ ఏఎన్ఎమ్ లు కాబట్టి సచివాలయంలో సచివాలయ ఏఎన్ఎమ్ లకు బదిలీలు జరిగాయని, తమతోపాటు తొమ్మిది డిపార్ట్ మెంట్లకు బదిలీలు జరగాయన్నారు. అన్ని డిపార్ట్ మెంట్ లలో ఉన్నవారు రిలీవ్ అయ్యారని, కేవలం సచివాలయం గ్రేట్ 3 ఏఎన్ఎమ్ మాత్రమే బదిలీ నియామక పత్రాలను ఇవ్వలేదన్నారు. రీ కౌన్సిలింగ్ నిర్వహించినా గ్రేట్ 3 ఏఎన్ఎమ్ లను బదిలీలు చేసేందుకు డి ఎం హెచ్ ఓ మొండి చేయి చూపుతోందన్నారు. ఈ వ్యవహార శైలి మొత్తం చూస్తుంటే జిల్లా వైద్యాధికారి కౌన్సిలింగ్ వ్యవహారంలో కాసులు కురిపించుకున్న వ్యవహారం ఏమైనా జరిగిందా అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అందులో భాగంగానే డి ఎం హెచ్ ఓ మాట తీరు, దాటవేయుతనం, ఇదంతా చూస్తుంటే తామంతా సచివాలయ ఏఎన్ఎమ్ లుగా ఎంతో నష్టపోయామని,ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి, మళ్లీ రీ కౌన్సిలింగ్ ను నిర్వహించే దురాలోచనతో తమకు అన్యాయం జరిగిన విషయాలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దీనస్థితిలో కూరుకు పోయామని మండిపడ్డారు. ఇదే నా పద్ధతి అన్నట్లు , వైద్యాధికారి నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా తమకు అర్థమవుతుందన్నారు. సచివాలయాలలోని మాతో పాటు అన్ని శాఖలకు కౌన్సిలింగ్ నిర్వహించిన విషయం తెలిసినదే. మరి సాటి ఉద్యోగస్తులుగా ఉన్న తమకు గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లతో డి ఎం హెచ్ ఓ కలిసి గ్రేట్ 3 ఏ ఎన్ ఎమ్ ల పై కక్ష సాధింపు చర్యలేనా అనివాపోతున్నారు. పై అధికారుల అనుసంధానంగా తాను వ్యవహరిస్తున్నట్లు సచివాలయ ఏఎన్ఎమ్ లకు డి ఎం హెచ్ ఓ తెలియజేశారన్నారు. గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లకు డి ఎం హెచ్ ఓ మద్దతిస్తూ వారే డైరెక్షన్ లో వైద్య శాఖలో చక్రం తిప్పుతూ తమని ముప్పు తిప్పలు పెడుతూ ...పైశాచిక ఆనందాన్ని పొందుతోందన్నారు. సాటి ఉద్యోగుల సాధక బాధలు తెలిసి తమని ఇరకాటంలోకి నెట్టి వెట్టి చాకిరి చేయించుకునేందుకు పన్నాగం పండినట్లు తెలుస్తోందన్నారు. ఒత్తిళ్లను తట్టుకొని విధి నిర్వహణలో
విధులు నిర్వహిస్తున్నా కూడా సచివాలయ గ్రేట్ 3 ఏఎన్ఎమ్ లనే ఎందుకు డీఎంహెచ్ ఓ టార్గెట్ చేస్తుందనేది అంతు చిక్కని ప్రశ్నగానే మిగిలిందన్నారు. పైకి ప్రేమపూర్వకంగా మాట్లాడినా, అంతర్గతంగా గ్రేట్ 3 ఏ ఎన్ ఎమ్ లపై వైద్య ముసుగులో నైవేద్యంగా కాసులు కుమ్మరించుకున్నట్లు తమకు తెలుస్తోందన్నారు. ఏది ఏమైనా నియామక పత్రాలను అందజేసి విధులలో చేరేందుకు నియామక పత్రాలను ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ లకు తాము విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు. లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. వసుంధర, రేఖ, సావిత్రి, పద్మావతి, అఖిల, సుశీల తదితరులు ధర్నా కార్యక్రమంలోపాల్గొన్నారు.

## పాటల పల్లకిలో పోస్టర్ ను ఆవిష్కరించిన

### నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై12రిపబ్లిక్ న్యూస్**
నారాయణాఖేడ్ నియోజకవర్గం నారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఏమ్మెల్యే గారి స్వగృహం లో ఈ నెల 13-7-2025 మెదక్ పట్టణంలోని %TNGO% భవన్ లో తెలంగాణ కళాకారులు నిర్వహించే పాటల పల్లకిలో అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు పాటల పల్లకిలో పోస్టర్ ను ఆవిష్కరించిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ ఈ కార్యక్రమం లో వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన, పండరి రెడ్డి, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసిలు, అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్,షారుఖాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,పుండ్లిక్,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

### కల్తీ కల్లు తాగి ఆసుపత్రిలో చేరిన వారిని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై12రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన పలువురు హైదరాబాదులో కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తుండగా హైదరాబాదులో కల్తీకల్లు తాగి కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన పోచవ్వ, నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన యాదమ్మ, మరియు నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన రాములు గారు అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మాటలు చెప్పడం తప్ప చేతలు చేతకాని ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే మద్యాన్ని, సారాని, కళు ్ని నిర్మూలిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వీరి అండతోనే కల్తీకలను కల్తీ సారాను తయారుచేసి దానిలో డ్రగ్స్ వాడడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెలిసి వీటిని నిర్మూలించి తగిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కృష్ణమూర్తి, ఆంజనేయులు, సతీష్, పురుషోత్తం, అనిల్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ డాక్టర్లుగా తీర్చిదిద్దండి

**వైద్య విద్య నేర్పే గురువులదే బాధ్యత**

**డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. చంద్ర శేఖర్**

**అభివృద్ధి, రీసెర్చ్ కు ప్రతి మెడికల్ కాలేజికి రూ. కోటి కేటాయిస్తున్నట్లు వెల్లడి**





**కర్నూలు ప్రతినిధి జూలై 11(రిపబ్లిక్ న్యూస్)** వైద్య విద్యను అంకితభావంతో నేర్చుకోవాలని, అప్పుడే ఉత్తమ డాక్టర్లుగా ఎదుగుతారని , ఆ విధంగా తీర్చిదిద్దే బాధ్యత విద్య నేర్పే గురువులదేనన్నారు డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. చంద్ర శేఖర్ శుక్రవారం కర్నూలు మెడికల్ కాలేజిని సందర్శించారు. ఆ తరువాత కాలేజీలోని కాన్ఫరెన్స్ హాల్ యందు డా. రఘునందన్ తో కలిసి వివిధ విభాగాల అధిపతులు ప్రొఫెసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. చంద్ర శేఖర్ మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజ్ యందు స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ వైద్య విద్య ప్రక్షాళనకు, ఆసుపత్రుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, అందుకు తగ్గట్టు గా పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను సందర్శించి రివ్యూ చేస్తామని తెలిపారు.

**ప్రభుత్వ మెడికల్ కాలేజికి రూ. కోటి ..**

మెడికల్ కాలేజీలో అభివృద్ధికి రీసెర్చ్ కార్యక్రమాలకు ప్రతి మెడికల్ కాలేజీకి కోటి రూపాయలు కేటాయిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కాలేజీలలో అవసరమైన పారామెడికల్ కోర్సులకు ప్రతిపాదనలు పంపాలని వెంటనే అనుమతులు ఇస్తామని తెలిపారు. వైద్య కళాశాలలో సమస్యల పరిష్కారం కొరకు ఈఎంఈ హెల్త్ యూనివర్సిటీ సంయుక్తంగా కళాశాలలో రివ్యూ చేయడం ద్వారా అక్కడికక్కడే సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడిందని మొదటగా ఆ కార్యక్రమాన్ని కర్నూల్లోనే శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ సూపరిండెంట్ డాక్టర్ నరసింహులు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ విజయ ఆనంద్ బాబు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీరాములు, సిడిఎస్ కమిటీ సభ్యులు, ఏపీ ఎమ్ఐ డిసి ఇంజనీర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మురికి నీటిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

**విచారణ చేపట్టి పోలీసులు**

**ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహం తరలింపు**



**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని రామ్ నాథ్ రెడ్డి నగర్ లోని పార్కు సమీపములో శుక్రవారం సిమెంట్ డ్రైనేజ్ నందు ఒక గుర్తు తెలియని మహిళ మురికి నీటిలో చనిపోయి పడి ఉండగా కనిపెట్టబడినది. మృతురాలి పేరు, చిరునామా, మరణ కారణము గురించి ఎలాంటి వివరాలు తెలియ రాలేదు. మృతురాలు వయస్సు సుమారు 40 నుండి 45 సం.ము లు ఉన్నట్లుగా, ఆమె మరణించి ఇప్పటికీ సుమారు 4 రోజుల ముందుగా సంభవించినట్లు గాకనపడుచున్నది. మృతురాలు సుమారు 5 అడుగుల పొడవు కలిగి ఉన్నది. ఒంటి మీద ఆకుపచ్చ రంగు లో లంగా, గులాబీ రంగు రవిక, పూల డిజైన్ కలిగిన సిమెంట్ రంగు చీర ధరించి ఉన్నది. శరీరమంతా ఉబ్బి ఉన్నది. మృతురాలి రవికలో జిప్పు గల ఒక చిన్న పర్సు ఉండి అందులో 2 వందల రూపాయల నోట్లు 9, వందరూపాయల నోట్లు 4, రెండు తాళము చెవులు, కొన్ని షాంపూ పాకెట్లు ఉన్నవి. ఈ విషయమై నంద్యాల టౌన్ 36 వ వార్డు వి. ఆర్.ఓ ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు. మృత దేహాన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరాణించారు. కావున మృతురాలు గురించి ఏవైనా సమాచారము ఉన్నచో నంద్యాల ఎస్.డి.పి.ఓ సెల్ నెంబర్ 9121101085కు కానీ లేదా నంద్యాల 2టౌన్ సీఐ సెల్ నెంబర్ 9121101087కు కానీ తెలియాలని పోలీసులు కోరారు.

## శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి

# విస్తృత అవగాహన కార్యక్రమాలు

**అత్యవసర సమయాల్లో మహిళల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన**

**శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111**





**నంద్యాల క్రైం, జులై 11, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ డౌన్లోడ్ రిజిస్ట్రేషన్, శక్తి యాప్ వాట్సాప్ నంబర్ పై పాఠశాలలు, కళాశాలలో పోలీస్ సిబ్బందితోపాటు శక్తి టీం బృందాలు విస్తృతంగా పర్యటించి అవగాహన కల్పించాలనే జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాఆదేశాలమేరకు నేడు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పించారు. శక్తి టీం బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్, అంగన్వాడీ కేంద్రాలు,నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ వివిధ మహిళా వసతి గృహాలు, ముఖ్యమైన కూడళ్లలో ప్రజలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ మహిళల సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ స్టేషన్ కు వెళ్లవలసిన అవసరం లేకుండా శక్తి ద్వారా డయల్ 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు, మహిళలకు శక్తి వలన కలిగే ప్రయోజనాల గురించి గోడప్రతుల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళలతో పాటు ప్రజలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు శాఖ ప్రజలకు మరింత సేవలు అందించడంలో భాగంగా శక్తి వాట్సాప్ నంబర్ 799348511 నంబర్ సేవ్ చేసుకొని పోలీసు వారి సేవలు పొందవచ్చునని తెలియజేశారు. పై వాట్సాప్ నంబర్ కు కాల్స్ లేదా మెసేజ్ చేసిన కొద్ది నిమిషాల్లోనే శక్తి టీం బృందాలు స్పందించి ఆపదలో ఉన్న వారి చెంతకు వెళ్లి రక్షణ కల్పిస్తారని ఈ సేవలో 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుచున్న , ఎవరైనా పోలీస్ వారి నిబంధనలను ఉల్లంఘించిన,ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ నేరాలు, వరకట్న వేధింపులు, ప్రేమ పేరుతో జరుగుచున్న మోసాలు, మహిళలు/చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి తెలిసిన వెంటనే 112,181,1098,1930 మొదలగు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఉండాలని పోలీస్ సిబ్బంది, శక్తి టీం బృందాలు అవగాహన కల్పించారు.

# కుక్కల దాడి....

## క్రిందపడి 4 ఏళ్ల పాప మృతి



**బనగానపల్లె జులై 11(రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కైప గ్రామంలో ఎస్సీ కాలనీలో కుక్కల దాడిలో క్రిందపడి చిన్నారి మృతితో వారి కుటుంబంలో విషాదం నెలకొంది గ్రామంలో జయరాముడు, రామేశ్వరి దంపతులకు కూతురు మధుప్రియ ( 4 సంవత్సరాల) పై వీధి కుక్కలు గుంపు ఒకసారిగా దాడి చేయడం జరిగింది. తీవ్ర భయాందోళనకు గురైన పాప పరుగులు పెడుతూ కింద పడింది.వెంటనే గమనించిన స్థానికులు కుక్కలను తరిమి పాపను రక్షించారు. అప్పటికే స్పృహ కోల్పోయిన పాపను బనగానపల్లె ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లడం జరిగింది.ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ పాప మృతి చెందింది బాధ్యత బంధువులు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి కుక్కల స్వైర విహారం వల్ల భయాందోళనకు గురవుతున్నామన్నారు. నంద్యాల, బనగానపల్లె వైపు వెళ్లే ద్విచక్ర వాహనాలపై కుక్కలు దాడి చేస్తున్నాయన్నారుబాధిత కుటుంబం మరొకరికి ఇలాంటి కష్టం రాకుండా అధికారులు చూడాలని వేడుకుంటున్నారు.అదేవిధంగా ప్రధాన రహదారిపై ఉన్న స్కూల్ ఎదుట స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నామని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేయించాలని అధికారులను గ్రామస్తులు కోరగా అధికారులు స్పందించి ఆర్డీవోకు తెలుపగా డోన్ ఆర్డీవో వెంటనే స్పందించి మధ్యాహ్న సమయంలో కైప గ్రామానికి చేరుకొని జరిగిన విషయాన్ని తెలుసుకుని బాధ్యత కుటుంబంతో మాట్లాడుతూ జరిగిన విషయాన్ని కలెక్టర్ కి నివేదిక పంపించి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామని డోన్ ఆర్డీవో ఆ కుటుంబానికి తెలియజేయడం జరిగింది చనిపోయిన పాప కుటుంబానికి అండగా ఉంటారని ఇలాంటి మళ్లీ జరగకుండా స్కూల్ ఆవరణంలో స్పీడ్ బ్రేకర్స్ ను త్వరలోనే నిర్మిస్తామని డోన్ ఆర్డీవో బాధితులతో మాట్లాడి పాప తల్లిదండ్రులను పరామర్శించడం జరిగింది

# విభిన్న ప్రతిభావంతుల సహాయ పరికారాల గుర్తింపు క్యాంపు





**డోన్ ::- ప్రతినిధి జులై 11 రిపబ్లిక్ న్యూస్** డోన్ నియోజకవర్గం లో నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సహాయ పరికరాల గుర్తింపు క్యాంపు డోంట్ గెస్ట్ హౌస్ కాంపౌండ్ లో జరిగిన ప్రతిభవంతులకు బ్యాటరీ ట్రై సైకిల్ మరియు ట్రై సైకిల్ సంక కర్రలు బ్లైండ్ స్టిక్స్ హియరింగ్ మిషన్స్ కృత్రిమ అవయవాలు మొదలగు కోట్ల రూపాయల విలువ చేసే సహాయ పరికరాల క్యాంపుని ఏర్పాటు చేశారు కార్యక్రమానికి పెద్ద ఎత్తున విభిన్న ప్రతిభవంతులు తరలిరావడం గత ఆరు సంవత్సరాలుగా ఎదురుచూసిన సహకరికారాల నాకు రాలేదని ఈ క్యాంపు ద్వారా మాకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వీటి ద్వారా నా పనులను చేసుకుంటామని విభిన్న ప్రతిభవంతులన్నారు.మా కష్టసుఖాలు తెలిసిన మా ఆశ జ్యోతి మా అభ్యున్నత కోసం కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించినందుకు విభిన్న ప్రతిభావంతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. మీకష్టాలు తీర్చడంలోనే నాకు ఆనందం ఉందని అందుకు నేను ఎంతవరకైనా కృషి చేస్తానని కంకణం కట్టుకున్న మన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అనేక సందర్భాల్లో మనకు తెలియజేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాలలో మాకు ఎలాంటి సహాయ పరికరాలు అందలేదని మాకు ఇచ్చే ఏదేవుడు వస్తారని వేయి కళ్ళతో ఎదురుచూసామని ఈ సందర్భంగా వచ్చిన విభిన్న ప్రతిభావంతులు ఆవేదనను తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కోట్ల ఏ జయ సూర్య ప్రకాష్ రెడ్డి నీకు ఏ సమస్యలు వచ్చినా మీ సమస్యలు తీర్చడానికి నేను ఎల్లవేళల సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు అదేవిధంగా ఇంటి పట్టాలు కొళాయిలు విభిన్న ప్రతివంతలకు ఉచితంగా అందించేటట్టుగా కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం విభిన్న ప్రతిభవంతులకు ఎంతో దోహదపడుతుందని విభిన్న ప్రతిభవంతులు ఈ సహాయ పరికరాల ద్వారా వారి కష్టాలు తీర్చుకోవాలని వారి యొక్క పనులు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఎల్లప్ప విబిన్న ప్రతిభవంతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వహించడానికి కృషి చేసిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు మన అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్న మన ఆత్మీయురాలు అయినటువంటి నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి అలాగే మన శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి , కూటమి ప్రభుత్వానికి మనమందరం రుణపడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎల్లప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బైరెడ్డి శబరి యువసేన నాయకులు మధు రంగస్వామి ఉభిన్న ప్రతిభావంతుల నాయకులు శివశంకర్ వెంకటేశ్వర్లు తిరుపతయ్య దేవేంద్ర కులాయమ్మ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రైతులు తప్పకుండా పంటల భీమా చేయాలి

**పంటల బీమాపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాల ఏర్పాటు..జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**





**నంద్యాల..జూలై..11 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలోని రైతులందరూ తమ పంటలకు తప్పకుండా పంటల బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ పై అగ్రికల్చర్, హార్టికల్చర్, బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ...నంద్యాల జిల్లాలో రైతులు వివిధ రకాల పంటలు పండిస్తుంటారని రైతులు వేసే ప్రతి పంటకు తప్పనిసరిగా పంటల బీమా చేయించాలన్నారు. పంటల బీమా చేయించడం వల్ల తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయి న రైతులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లిస్తారన్నారు. కావున రైతులు ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమాకు సంబంధించి కౌలు రైతులతో సహా పంట వేసిన ప్రతి రైతు పంటల బీమాలో చేరడానికి అర్హులన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని రైతులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఖరీఫ్, 2025 సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు సాగు చేశారో ఆ పంటలన్నింటికీ క్రాఫ్ ఇన్సూరెన్స్ తప్పకచేయించే విధంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, అధికారులు సిబ్బంది రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రైతులు తాము వేసిన పంటలకు సంబంధించి ఎటువంటి సందేహాలున్న దగ్గరలోని ఆర్ఎస్ కె కేంద్రాలకు వెళ్లి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలు ఎరువు మందులు పంపిణీ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుంచి సమస్యలు రాకూడదన్నారు.




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ప్రతితల్లికీ ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ పథకం ద్వారా ఎటువంటి చిన్న సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఏడి నాగరాజు, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, అగ్రికల్చర్ ఏవోలు, ఉద్యానవన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com